షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక


సంపుటి : 1 సంచిక : 341 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 28 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 341 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 28 October 2024 PAGES : 8 PRICE : 5/-

## బీజేపీ మా సైద్ధాంతిక విరోధి...
# డీఎంకే మా రాజకీయ ప్రత్యర్థి

- రాజకీయ పార్టీ స్థాపించిన తమిళ హీరో విజయ్
- విల్లుపురం జిల్లాలో భారీ బహిరంగ సభ
- సమాజాన్ని విచ్ఛిన్నం చేసేవాళ్లే తమకు మొదటి శత్రువులన్న విజయ్
- డీఎంకేపై పరోక్ష విమర్శలు
- వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటన
- ఎంజీఆర్, ఎన్టీఆర్ స్ఫూర్తితోనే..రాజకీయాల్లో
- పెరియార్ ఈవీ రామసామి, కె. కామరాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్, వేలు నాచియార్, అంజలై అమ్మాళ్ వేసిన బాటలోనే తమిళగ వెట్రి కజగం (టీవీకే) పయనిస్తుంది
- సినిమాల్లో హీరోగా నటిస్తూ తాను అత్యున్నత శిఖరాల్లో అధిరోహించారు
- తన ఈ రాజకీయ ప్రయాణంలో మహిళలు కీలక పాత్ర పోషించబోతున్నారు

2లో





## ఈ నెల 31న తిరుమలలో
# వీఐపీ దర్శనాలు రద్దు

- అక్టోబరు 31న దీపావళి
- సిఫారసు లేఖలపై వీఐపీ దర్శనాలు అనుమతించబోమన్న టీటీడీ
- ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయింపు

**తిరుమల**

తిరుమలలో అక్టోబరు 31న వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. దీపావళి ఆస్థానం నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని ఆ రోజున టీటీడీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో, దీపావళి రోజున సిఫారసు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలను అనుమతించరు. అయితే ప్రోటోకాల్ ప్రముఖులకు మినహాయింపు ఉంటుంది. దీనిపై టీటీడీ స్పందిస్తూ, అక్టోబరు 30న సిఫారసు లేఖలు స్వీకరించబోమని స్పష్టం చేసింది.

## పెట్టుబడుల
# ఆకర్షణే లక్ష్యంగా

- పారిశ్రామిక వేత్తలతో రౌండ్‌టేబుల్ సమావేశం
- యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఏపీలో పారిశ్రామిక పాలసీలు : అమెరికాలో మంత్రి లోకేశ్
- అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు
- డిసెంబర్ నుంచి అమరావతి పనులు... 5 బిలియన్ డాలర్లతో క్యాపిటల్ రీజియన్ అభివృద్ధి
- ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో యావియేషన్ వర్సిటీ, డాటా సెంటర్ ఏర్పాటు
- శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ రౌండ్ టేబుల్ సమావేశం



**శాన్ ఫ్రాన్సిస్కో**

శాన్ ఫ్రాన్సిస్కోలోని సంస్థ కార్యాలయ ఆవరణలో జరిగిన ఒక కార్యక్రమంలో జెండా ఊపి నూతన వాహనాన్ని అమెరికా మార్కెట్ లోకి విడుదల చేశారు. ఏపీలో పురుడు పోసుకున్న బోసన్ మోటార్స్ అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఆనందంగా ఉందని లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బోసన్ సంస్థ కార్యాలయంలో పలువురు పారిశ్రామికవేత్తలు మంత్రి లోకేష్ తో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో తమ సంస్థ కార్యకలాపాల విస్తరణకు సంబంధించి ఆన్ వ్యూ సొల్యూషన్స్ ప్రతినిధి జోయల్ మంత్రి లోకేష్ కు వివరించారు. ఈ సందర్భంగా స్మార్ట్ సిటీ సొల్యూషన్స్ కు సంబంధించి రూపొందించిన డెమోను ప్రదర్శించారు. తర్వాత ఫాల్కన్ ఎక్స్ ప్రతినిధులు - మిగతా3లో



## డిజిటల్ అరెస్టులపై
# అవగాహన అవసరం

- 'మన్ కీ బాత్'లో మోదీ
- సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఏ దర్యాప్తు సంస్థ కూడా ఫోన్ ద్వారా కానీ వీడియో కాల్ ద్వారా కానీ విచారణ చేపట్టదని స్పష్టం
- డిజిటల్ అరెస్టు బాధితుల్లో అన్ని వర్గాల వారు, అన్ని వయసుల వారు ఉన్నారు
- కష్టపడి సంపాదించుకున్న లక్షలాది రూపాయలు పోగొట్టుకున్న వాళ్లు కూడా చాలా మందే ఉన్నారు.



# ఆమ్రపాలికి కీలక పోస్టింగ్

తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లిన ఐఏఎస్‌లకు కీలక పోస్టింగ్‌లు!

ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీగా కాటా ఆమ్రపాలి

ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగా ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు

కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణీప్రసాద్

కార్మిక శాఖ అదనపు బాధ్యతల నుంచిఎం.ఎం.నాయక్‌ను రిలీవ్ చేస్తూ ఉత్తర్వులు

## జగన్‌కి ఇంకా చంద్రబాబు
# పిచ్చి వీడలేదా ?



- విజయసాయి కూడా అలాంటివాడే
- జగన్-షర్మిల ఆస్తుల వివాదంలో విజయసాయి వ్యాఖ్యలు
- షర్మిల గొడవ ఆస్తి కోసం కాదని అధికారం కోసం అని విమర్శలు
- చంద్రబాబు కళ్లలో ఆనందం కోసమే షర్మిల మీడియా సమావేశాలు అని వెల్లడి
- ఇది జగన్ ఇచ్చిన స్క్రిప్ట్ కాదని విజయసాయి ప్రమాణం చేయాలన్న షర్మిల



## బెంగాల్‌లో శాంతి నొలకొనాలంటే
# సరిహద్దు చొరబాట్లు ఆగాలి

- సరిహద్దు చొరబాట్లను నిలిపివేస్తేనే పశ్చిమబెంగాల్‌లో శాంత నెలకొంటుందని
- 2026లో మార్పును కోరుకోండి. మేము ఈ చొరబాట్లకు అడ్డుకట్ట వేస్తాం.
- "సరిహద్దులు అతిక్రమణను అడ్డుకునేందుకు చట్టపరమైన మార్గం లేనప్పుడు అక్రమ వలసలు చోటుచేసుకుంటాయి.
- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

## ఉపాధి హామీ పనుల
# నాణ్యతలో రాజీ పడొద్దు

- గత ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- పంచాయతీల్లో అభివృద్ధి పనులపై అధికారుల తనిఖీలు
- నేడు సమీక్ష నిర్వహించిన పవన్ కళ్యాణ్
- ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులకు నిర్దేశం
- ప్రతి దశలోనూ తనిఖీలు చేస్తుండాలని ఆదేశాలు



**అమరావతి**

రాష్ట్రంలో జరిగే ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీపడొద్దని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతి దశలోనూ నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తనిఖీలు చేస్తుండాలని ఆదేశించారు. ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. - మిగతా3లో

# జగన్‌కి ఇంకా చంద్రబాబు పిచ్చి వీడలేదా ?

**అమరావతి :** జగన్–షర్మిల ఆస్తుల పంపకం వివాదంలో తాజాగా వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా పలు వ్యాఖ్యలు చేశారు. ఆస్తి గొడవ అయితే పరిష్కారం చేసుకోవచ్చని, కానీ ఇది ఆస్తి గొడవ కాదని, అధికారం కోసం గొడవ అని విజయసాయిరెడ్డి విమర్శలు చేశారు. చంద్రబాబు కళ్లలో ఆనందం కోసమే షర్మిల మీడియా సమావేశాలు పెడుతుందని, షర్మిల మీడియా సమావేశాల్లో 95 శాతం జగన్ ను విమర్శించడమే ఉంటుందని వివరించారు. అసలు, జగన్ కు షర్మిల రాసిన లేఖ చంద్రబాబుకు ఎలా చేరిందని విజయసాయి ప్రశ్నించారు. విజయసాయి వ్యాఖ్యలపై షర్మిల బదులిచ్చారు. విజయసాయి మాట్లాడిందంతా జగన్ ఇచ్చిన స్క్రిప్టేనని అన్నారు. జగన్ ఇచ్చిన స్ట్రిప్ట్ చదవలేదని విజయసాయిరెడ్డి ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. ఆస్తుల్లో నలుగురు బిడ్డలకు వాటా అని నాడు వైఎస్సార్ కరాఖండీగా తీర్మానించారని షర్మిల స్పష్టం చేశారు. ఆస్తుల పంపకంపై వైఎస్సార్ నిర్ణయం అబద్ధమని మీ బిడ్డలపై ప్రమాణం చేయగలరా? విజయసాయిరెడ్డిని ప్రశ్నించారు.

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కి ఇంకా చంద్రబాబు పిచ్చి వీడినట్లు లేదని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. ఇప్పటికీ అద్దంలో చూసుకుంటే.. వైఎస్ జగన్‌కి చంద్రబాబే కనిపిస్తున్నట్లుగా ఉందన్నారు. చంద్రబాబు కళ్లల్లో ఆనందం చూడటానికో.. ఆయన బ్రాండింగ్‌ను ఫాలో అవ్వడానికో.. ఆయన్ని ఇంప్రెస్ చేయడానికో.. పని చేయాల్సిన అవసరం వైఎస్ఆర్ బిడ్డనైన తనకు లేదని. ఎన్నటికీ రాదని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఆస్తి వివాదం నేపథ్యంలో సోదరుడు వైఎస్ జగన్, వైఎస్ షర్మిల మధ్య లేఖాస్త్రాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. మధ్యలో స్పందించిన వైసీపీ సీనియర్ నేత, ఎంపీ విజయసాయి రెడ్డికి షర్మిల్ ఇవాళ (ఆదివారం) గట్టి కౌంటర్



ఇచ్చారు. "మీరు చదివింది వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్క్రిప్ట్ కాదని ప్రమాణం చేయగలరా?" అంటూ విజయసాయిరెడ్డిని ఆమె ప్రశ్నించారు.

విజయసాయిరెడ్డికి చురకలు

ఆస్తుల గురించి నలుగురు మనవళ్లు, మనవరాళ్లకు సమాన వాటా ఉంటుందన్నది వైఎస్ఆర్ మ్యాండేట్ అని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల గుర్తు చేశారు. " విషయం అబద్ధమని మీ బిడ్డల మీద ప్రమాణం చేయగలరా?. మీరు సైతం జగన్ మోహన్ రెడ్డి మోచేతి నీళ్ళు తాగిన వాళ్ళే. రాజకీయంగా, ఆర్థికంగా జగన్ వల్ల బలపడిన వాళ్ళే మీరు. ఇలా కాకపోతే ఎలా మాట్లాడుతారులే" అంటూ విజయసాయిరెడ్డికి చురకలంటించారు.

**కాంగ్రెస్ కారణం కాదు...**

ఇక వైఎస్ఆర్ మృతికి కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ కారణం కాదని షర్మిల అన్నారు. రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వైఎస్ఆర్ తీసుకొచ్చారని అన్నారు. అలాంటి బంగారు బాతును ఎవరు చంపుకోరన్నారు. సొంత కళ్లను ఎవరజ పొడుచుకోరని వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. అయితే వైఎస్ఆర్ మరణానికి చంద్రబాబు కారణం అయితే %ా% మీరు అధికారంలో ఉన్న ఐదేళ్లు గాడిదలు కాశారా? అని ఆమె ప్రశ్నించారు.

వైఎస్ఆర్ మరణం, చంద్రబాబు పాత్రపై ప్రత్యేక విచారణ ఎందుకు జరిపించలేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌ను నిలదీశారు. దర్యాప్తు చేసి నిజానిజాలు ఎందుకు బయట పెట్టలేదన్నారు. దోషులను ఎందుకు శిక్షించలేదని ప్రశ్నించారు. అనుమానం ఉండి.. ఈ ఐదేళ్లు అధికారంలో ఉండి.. ఎందుకు ఒక్క ఎంక్వైరీ కూడా వెయ్యలేదు? ఇది మీ చేతకానితనానికి నిదర్శనం కాదా? అంటూ సోదరుడు వైఎస్ జగన్‌కు వైఎస్ షర్మిల ప్రశ్నలు సంధించారు.

**తల్లిని కోర్టుకు ఈడ్చిన విషపు నాగు**

వైఎస్ఆర్ మరణానంతరం చార్జిషీట్‌లో ఆయన పేరు చేర్పించింది మీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కాదా? అని విజయసాయిరెడ్డిని నిలదీశారు. కేసుల నుంచి బయట పడటానికి పొన్నవోలుతో కలిసి ఈ కుట్ర చేయలేదా? అలా చేయకపోతే జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే, మొదటగా అడ్వకేట్ జనరల్ పదవి ఎందుకు ఇచ్చారన్నారు. ఇప్పుడు మళ్ళీ తన స్వప్రయోజనం కోసం తల్లిని కోర్టుకు ఈడ్చిన విషపు నాగు జగన్ కాదా? అని ప్రశ్నించారు.

**సభ్యతా సంస్కారం ఉందని ఎలా అనుకోవాలి**

అయితే టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబుతో తనకు ఎటువంటి వ్యక్తిగత సంబంధాలు లేవన్నారు. గతంలో వైఎస్ఆర్ తన బిడ్డ వివాహానికి చంద్రబాబు నాయుడుని పిలిచారన్నారు. అలాగే తాను సైతం చంద్రబాబును తన కుమారుడి వివాహానికి పిలిచానని చెప్పారు. నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబును పెళ్లికి ఆహ్వానిస్తే.. తన చీర రంగు గురించి సైతం విపరీత అర్థాలు తీసే మీలాంటి వాళ్ళకు.. సభ్యతా సంస్కారం ఉందని ఎలా అనుకోవాలి? అంటూ సోదరుడు వైఎస్ జగన్‌పై వైఎస్ షర్మిల నిప్పులు చెరిగారు.

## ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

-**మొదటిపేజీ తరువాయి**



గత వైసీపీ ప్రభుత్వం చేసినట్టు పంచాయతీ నిధులు పక్కదారి పట్టించవద్దు అని అధికారులకు స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనుల నాణ్యతలో రాజీ పడవద్దని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. అన్ని దశల్లోనూ నాణ్యతా ప్రమాణాలు తనిఖీ చేయాలన్నారు. పనులు సాఫీగా సాగేందుకు కేంద్రం నుంచి ఉపాధి హామీతోపాటు 15వ ఆర్థిక సంఘం నుంచి నిధులు వచ్చాయని తెలిపారు. వాటిని సక్రమంగా ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్రంలో 13 వేల 326 పంచాయతీల్లో అభివృద్ధి పనుల నాణ్యతను అధికారులు తనిఖీ చేయాలన్నారు. ఈ మేరకు ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కృష్ణ తేజ, ఉపాధి హామీ పథకం అధికారులు, ఇంజినీరింగ్ అధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు.

**రోడ్లపై ప్రత్యేక దృష్టి..**

రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, మారుమూల ప్రాంతాలకు వెళ్లే రోడ్లను బాగుచేయడం తమ ప్రధాన లక్ష్యమని పవన్ తెలిపారు. 2024 –25లో 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 22 వేల 525 గోకులాలు, 30 వేల ఎకరాలకు సంబంధించి నీటి సంరక్షణ కందకాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పల్లె పండుగ నుంచి ఆ పనులు మొదలు కావాలన్నారు. "ఉపాధి హామీ, ఆర్థిక సంఘం నిధుల ద్వారా చేపట్టే పనులను నిర్దేశిత ప్రమాణాల మేరకు చేయాలి. ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాల తనిఖీ తప్పనిసరి. పనులు ఏ దశలో ఉన్నాయో కూడా ప్రజలకు తెలియచేస్తేనే పారదర్శకత ఉంటుంది. వైసీపీ మాదిరి పంచాయతీలకు దక్కాల్సిన నిధులను పక్కదారి పట్టించడం లేదు. ఈ విషయాన్ని ప్రజలకు చెప్పాలి. సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డుల ద్వారా కూడా ఏ పంచాయతీకి ఎంత నిధులు అందాయో, వాటి ద్వారా చేస్తున్న పనులు ఏంటో వివరించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి గ్రామ సభల నిర్వహణ, పల్లె పండుగ కార్యక్రమాల ద్వారా పనుల ప్రారంభం జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఉండాలి. మనం చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతగా పూర్తి చేయడం ద్వారా అందరికీ ఆదర్శంగా నిలివాలి" అని పవన్ కళ్యాణ్ సూచించారు.

## ఆమ్రపాలికి కీలక పోస్టింగ్



**అమరావతి :** తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిన సీనియర్ ఐఏఎస్ అధికారులకు చంద్రబాబు ప్రభుత్వం ఆదివారం పోస్టింగులు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీగా కాటా ఆమ్రపాలిని నియమించింది. అలాగే ఏపీ టూరిజం అథారిటీ సీఈఓగా ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు కేటాయించింది. ఇక కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా వాణి ప్రసాద్‌ను నియమించింది. ఇప్పటి వరకు ఏం ఏం నాయక్ కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహించే వారు. ఆయన్ని ఆ బాధ్యతల నుంచి ప్రభుత్వం రిలీవ్ చేసింది. అలాగే ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్‌గా వాకాటి కరుణను నియమించింది. జాతీయ హెల్త్ మిషన్ డైరెక్టర్‌గా ఆమెకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇక పురావస్తు, మ్యూజియం శాఖ కమిషనర్ జి. వాణీ మోహన్‌ను సాధారణ పరిపాలన శాఖలో సర్వీస్ వ్యవహారాల ముఖ్య కార్యదర్శిగా బదిలీ చేసింది. ప్రస్తుతం ఆ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న పోల భాస్కర్‌ను ప్రభుత్వం రిలీవ్ చేసింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వం జారీ చేసింది.

**ఆంధ్రా కేడర్.. తెలంగాణలో విధులు**

ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన ఈ ఐఏఎస్‌లంతా తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారు. అయితే వీరు ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాలని అలాగే.. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తెలంగాణ కేడర్ వాళ్లు.. సొంత కేడర్‌కు వెళ్లాలంటూ డీఏవోపీ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై వారంతా సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. వారికి అక్కడ ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ సైతం వారికి ఎదురు దెబ్బ తగిలింది. దీంతో వారంతా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఆ క్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే వారిని రిలీవ్ చేశారు. వారంతా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. దాంతో వారికి ఆదివారం పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా

-**మొదటిపేజీ తరువాయి**

మంత్రిని కలిసి తమసంస్థ సిరిస్ ఎ స్టార్టప్ లతో వివిధ రంగాల్లో ఆవిర్కరణలకు సిద్ధంగా ఉన్న పోర్ట్ ఫోలియోలను వివరించారు. అనంతరం డిజిసెర్ట్ సిఇఓ అమిత్ సిన్హా మంత్రి లోకేష్ ను కలిసి తమ సంస్థ కార్యకలాపాలను తెలియజేశారు. డిజిటల్ సర్టిఫికేషన్, భద్రతలకు సంబంధించి డిజిసెర్ట్ సురక్షితమైన ఆన్ లైన్ ఎకో సిస్టమ్ ను అభివద్ధి చేస్తున్నదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆయా సంస్థల అనుబంధ యూనిట్లను ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటుచేయాలని కోరారు. సరైన ప్రతిపాదనలతో వస్తే పరిశ్రమలస్థాపనకు సింగిల్ విండో విధానం ద్వారా వెనువెంటనే అనుమతులతోపాటు మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని తెలిపారు. ఎపి సిఎం, విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నేతత్వాన ఎపిలో పరిశ్రమల స్థాపనకు మెరుగైన ఎకోసిస్టమ్ ఏర్పాటు చేశామని లోకేష్ పేర్కొన్నారు.

అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. యువతకు రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఆరు పాలసీలను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని ప్రస్తావించారు. శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ' నాలుగవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు మీ నుంచి రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కియా ఒక ఉదాహరణ. రాష్ట్రంలో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం నెలకొని ఉంది. ఏపీలో దేశంలోనే 2వ అతిపెద్ద తీరప్రాంతం ఉంది. త్వరలో 4 కొత్త పోర్టులు రాబోతున్నాయి. కర్నూలు జిల్లాను డ్రోన్ వ్యాలీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. ఉమ్మడి చిత్తూరు,



కడప జిల్లాలను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఇప్పటికే దేశంలో తయారయ్యే సెల్ ఫోన్లలో 25 శాతం ఏపీలోనే తయారవుతున్నాయి. దేశవ్యాప్తంగా 50 శాతం ఏసీలు కూడా ఏపీలోనే తయారవుతున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం" అని అన్నారు.

**డిసెంబర్ నుంచి అమరావతి రాజధాని పనులు**

కృష్ణా, గుంటూరు క్యాపిటల్ రీజయన్‌లో 5 బిలియన్ డాలర్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. డిసెంబర్ నుంచి అమరావతి నిర్మాణపనులు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. "గోదావరి జిల్లాల్లో ఆక్వా ఎక్స్ ఫోర్ట్స్, పెట్రో కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా రంగాలపై దృష్టిసారించాం. రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ డేటా సెంటర్ రాబోతున్నాయి. త్వరలో టీసీఎస్ సంస్థ తమ కార్యకలాపాలను ప్రారంభించబోతోంది. రాష్ట్రాన్ని గ్లోబల్ మాన్యూఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు యువకుడైన సాయికాంత్ వర్మ నేతృత్వంలో ఈడీబీని పునరుద్దరించాం. రాజకీయంగా జాతీయ స్థాయిలో కీలకపాత్ర వహిస్తుండటం ఏపీకి కలసొస్తోంది. భారత్‌లో డేటా రెవెల్యూషన్ రాబోతోంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని పారిశ్రామిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. అందులో ఏపీ కీలకపాత్ర పోషించబోతోంది. ప్రధాని మంత్రి మోదీ 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం వేగవంతంగా ముందుకు సాగుతోంది. అమెరికాలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు ఏపీకి వచ్చి రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

**ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి: శ్రీకర్ రెడ్డి**

శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేశ్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగస్వామ్యం కావాలన్న ఉద్దేశంతో కాన్సులేట్ జనరల్ తరపున రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకుందని ప్రస్తావించారు. కాగా ఈ సమావేశంలో ఇండియాస్పోరా ఫౌండర్ ఎంఆర్ రంగస్వామి, ఫాల్కన్ ఎక్స్ కో ఫౌండర్ రాజు ఇందుకూరి, గూగుల్ వైస్ ప్రెసిడెంట్ రావు సూరపనేని, ఏ5 కార్పొరేషన్ సీఈవో వినయ్ కృత్తివెంటి, అప్లయ్డ్ మెటీరియల్స్ సిటీఓ ఓం నలమాసు, పై డాటాసెంటర్ సీఈవో కళ్యాణ్ ముప్పనేని, గ్లోబల్ ఇండస్ట్రీ ఎనలిస్ట్స్ సీఈవో రాంరెడ్డి, ఐటీ సర్వ్ అలయెన్స్ ప్రతినిధులు హరి గక్కని, సురేషే మానుకొండ, వినోద్ బాబు ఉప్పు, వినయ్ పర్చూరి, రిఫిక్స్ ఏసీ సీఈవో అనిరుథ్ రెడ్డి, క్లియర్ స్టోన్ వెంచర్ డైరెక్టర్ విష్ మిశ్రా, టీసీఎస్ బిజినెస్ యూనిట్ హెడ్ కేశవ్ వర్మ, నడ్జ్ ఏఐ సీఈవో సారిన్ షా, వెస్ట్ బ్రిడ్జి క్యాపిటల్ వైస్ ప్రెసిడెంట్ రవి కన్నెగంటి, బాటా ప్రతినిధులు శ్రీమతి విజయ ఆసూరి, జయరామ్ కోమటి, సిలికానాంధ్ర ప్రెసిడెంట్ ఆనంద్ కూచిభొట్ల, కార్యదర్శి రాజు చామర్తి, హాస్ బిజినెస్ స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ సోలోమన్ డార్విన్, సోలిక్స్ టెక్నాలజీస్ సీఈవో సాయి గుండవల్లి, ఐసెరా కో ఫౌండర్, ముద్దు సుధాకర్, టాల్ హాస్పటల్స్ సీఈవో కిషోర్ గాదిరాజు, ఏపీ ప్రతినిధి బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా అందని వరదల పరిహారం

**సిఎంఓను తప్పు దోవ పట్టిస్తున్న అధికారులు?**

**విజయవాడ :** విజయవాడలో బుడమేరు వరద పరిహారం అందక బాధితుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఇప్పటికీ వేలాదిమందికి పరిహారం అందకపోవడంతో నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. మరోవైపు అందరికి పరిహారం చెల్లించేసినట్టు కొందరు ఐఏఎస్ అధికారులు సిఎంఓను మభ్యపెట్టడమే సమస్యకు కారణంగా కనిపిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం బుడమేరు వరద బాధితుల పాలిట శాపంగా మారింది. ఆగస్టు 30, 31 తేదీల్లో కురిసిన ఆకస్మిక వర్షాలతో విజయవాడ నగరంలోని 32 డివిజన్లు వరద ముంపుకు గురయ్యాయి. సెప్టెంబర్ 1వ తేదీ తెల్లవారు జామున బుడమేరు కట్టలకు గండి పడటంతో నగరాన్ని వరద ముంచెత్తింది. వరదను అంచనా వేయడం నుంచి బాధితులకు పరిహారం అందించడం వరకు ఎన్టీఆర్ జిల్లా అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతూనే ఉంది. వరదలు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా సర్వం కోల్పోయిన బాధితులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. వరద ముంపుకు గురైన బాధితులకు ఉదారంగా సాయం చేయాలని ఏపీ సీఎం ఆదేశించినా దానిని అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం విఫలమైంది. ముఖ్యమంత్రి వద్ద మంచి మార్కులు కొట్టేసే క్రమంలో కొందరు అధికారుల నిర్వాకంతో వరద నష్టం లెక్కింపులోనే గందరగోళం జరిగింది. వరద ముంపు పూర్తిగా తగ్గకుండానే ఎన్యూమరేషన్ చేపట్టడంతో పెద్ద సంఖ్యలో బాధితుల పేర్లు జాబితాల్లో చేరలేదు. ఆ తర్వాత బాధితుల పేర్లను చేర్చడంలో సచివాలయాల నుంచి తాసీల్దార్ల వరకు ఉదాసీనంగా వ్యవహరించారు. మొదటి, రెండో అంతస్తుల్లో ఉన్న వారికి కూడా పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి ఆదేశించినా ఇప్పటి వరకు వారికి పరిహారం దక్కలేదు. పదేపదే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు విసిగిపోయారు. విజయవాడ నగరాన్ని ముంచెత్తిన వరదలో బాధితులకు గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్యమంత్రి పరిహారం ప్రకటించారు. బాధితుల్లో చాలామంది సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగలడంతో వారిని ఆదుకునేలా పరిహారం ప్రకటించారు. అయితే బాధితులను గుర్తించడంలో మాత్రం రెవిన్యూ యంత్రాంగం దారుణంగా విఫలమైంది. వరద నష్టాన్ని అంచనా వేయడంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి రప్పించిన 1700 బృందాలు హడావుడిగా, మొక్కుబడిగా సర్వే చేయడంతోనే ఈ సమస్య తలెత్తింది. సచివాలయాల స్థాయిలోనే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వారికి జాబితాలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో ఇప్పటికీ పరిహారం దక్కలేదు. విజయవాడ నగరంలోని రెండు ఎమ్మార్వో కార్యాలయాల పరిధిలో వేల సంఖ్యలో బాధితులకు ఇప్పటికీ పరిహారం దక్కలేదు. దీనిపై గత కొన్ని రోజులుగా సీపీఎం ఆందోళన నిర్వహిస్తోంది. బాధితులకు సరైన సమాచారం ఇవ్వకపోవడం, పరిహారం చెల్లింపులో అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పు పడుతూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.



వరద నష్టంపై సమగ్ర సర్వే చేపట్టాలని డిమాండ్ చేస్తోంది. తాజాగా విజయవాడ భవానీపురంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని బాధితులు ముట్టడించారు. మరోవైపు వరద పరిహారం చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ఐఏఎస్ అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారు. క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతుందో గుర్తించే ప్రయత్నాలు కూడా చేయకుండా రాజకీయ ప్రేరేపిత ఉద్యమాలుగా నివేదికలు ఇస్తున్నారు. అంతిమంగా అది ప్రభుత్వ వైఫల్యంగా మారింది. విజయవాడ వరద బాధితులకు సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రివ్యూలో అందరికి పరిహారం అందినట్టు ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్, విఎంసి కమిషనర్ పేర్కొన్నారు. వరదలు తగ్గిన 15 రోజుల్లో 4,19,528 మందికి ప్రభుత్వం పరిహారం అందించామని, ఇప్పటి వరకు మొత్తం రూ.618 కోట్ల పరిహారం నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ముందుగా రూ.602 కోట్లు బదిలీ చేశామని...తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దాదాపు 9 వేల మందికి మరో రూ.16 కోట్లు చెల్లించామని అధికారులు తెలిపారు. తరువాత కూడా చాలా మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నారని..వాటిని కూడా పరిగణలోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. మళ్లీ కొత్తగా 2,954 దరఖాస్తులు రాగా....పరిశీలనలో 1,646 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించామని.....మిగిలిన వాటిలో 1052 దరఖాస్తులు అర్హత లేనివిగా తేల్చామని చెప్పారు. పరిహారం కోసం వచ్చే ప్రతి దరఖాస్తు పరిశీలించాలని అర్హులు ఉంటే తప్పకుండా సాయం అందేలా చూడాలని అధికారులను సిఎం ఆదేశించారు. సచివాలయాల్లో లబ్ధిదారుల వివరాలు పూర్తిగా ప్రదర్శించాలని సిఎం సూచించారు. ఒకవేళ ఎవరైనా పరిహారం పొందడానికి అనర్హులు అయితే...ఆ విషయాన్ని వారికి స్పష్టంగా తెలియజెప్పాలని ఆదేశించారు. మొత్తం 2954 దరఖాస్తుదారుల వివరాలను సచివాలయంలో, వెబ్ సైట్ లో ఉంచాలని సిఎం ఆదేశించారు. వీరితో పాటు మొదటి ఫేజ్ లోపరిహారం పొందిన 4,19,528 మంది పేర్లు కూడా ఆయా సచివాలయాల్లో ప్రదర్శించాలని సిఎం సూచించారు. గత నెలన్నరగా లబ్దిదారుల వివరాలను అందుబాటులో ఉంచాలని సిఎం స్వయంగా ఆదేశించినా 179 సచివాలయాల్లో ఎక్కడా అది ఆచరణలోకి రాలేదు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## 'హై టెన్షన్'ను తగ్గించారు

గుంతలను పూడ్చిన అధికారులు

షణ్ముఖ వెలుగు కథనానికి స్పందన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 27)
ఇటీవల కురిసిన వర్షాలకు భాగ్యనగర్ 4వ లైన్‌లో ప్రమాదకరంగా గుంతలు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాహనదారుల (తరువాయి 4లో...)

# కరోళ్లపాడు కష్టాలు తీరేనా...?



గుంతల రోడ్లతో ప్రయాణం నరకం
నిధులు మంజూరైనా అప్పట్లో సాగని పనులు
పట్టించుకోని వైసీపీ నాయకులు
ఆశలన్నీ ఎమ్మెల్యే ఉగ్ర పైనే
దాత సహకారంతో తాత్కాలిక మరమ్మత్తులు

(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 27)
కరోళ్లపాడు రోడ్డు అంటేనే ప్రజలు అల్లాడిపోతున్నారు. ఆ రోడ్డు ప్రయాణం అంటే నరకానికి వెళ్లినట్లే. ఉన్న తారు రోడ్డు అడుగడుగునా గుంటలే... కానీ 2014లో టీడీపీ ప్రభుత్వం రూ.1.12 కోట్లతో సిసి రోడ్డు మంజూరు చేసినా పనులు జరగలేదు. 2019 నుండి అధికారంలోకి వచ్చిన వైసీపీ ఆ నిధులతో సిసి రోడ్డు వేయకపోగా తారు రోడ్డు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు. పామూరు - కందుకూరు హైవే రోడ్డు నుండి ఆరు కిలోమీటర్ల కరోళ్లపాడు రోడ్డు వాహనదారులకు నరకం చూపిస్తుంది. ఊరి సమీపంలో ఉన్న మట్టి రోడ్డును సిసి రోడ్డుగా మారుస్తూ నిధులు మంజూరు చేసినా రోడ్డు నిర్మాణం జరక్క ప్రజలు అవస్థలు పడుతున్నారు. గతంలో బిటి రోడ్డు నిర్మాణానికి కల్వర్టు కట్టారు. కాని అది అసంపూర్తిగా వదిలేయడంతో ఆర్అండ్‌బి రోడ్డు నుండి కరోళ్ళపాడు వెళ్ళేందుకు ప్రజల బాధలు వర్ణణాతీతం. ఆర్అండ్‌బి రోడ్డు నుండి తూర్పుకట్టకింద పల్లి, కరోళ్ళపాడు గ్రామ ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. కానీ ఆరు కిలోమీటర్ల ప్రయాణం గంటకు పైగా సమయం పడుతుందంటే రోడ్డు పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. రోడ్డు దయనీయ స్థితిని గుర్తించి స్థానిక నాయకుడు పాలపర్తి వెంకటేశ్వర్లు తన స్వంత నిధులతో తాత్కాలికంగా మట్టి తోలి కొంత మేర రాకపోకలను మెరుగు పరిచారు. పదేళ్ళుగా కరోళ్ళపాడు రోడ్డును బాగు చేయాలని కోరినా అప్పటి పాలకుల చెవికెక్కలేదు. దీంతో ప్రజలు రాకపోకలు సాగించాలంటే అల్లాడిపోతున్నారు.

**ఎమ్మెల్యే ఉగ్రపైనే ఆశలు :** అభివృద్ధే అజెండాగా పెట్టుకుని నియోజకవర్గ అభివృద్ధికి అవిరల కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర పైనే కరోళ్ళపాడు గ్రామస్థులు ఆశలు పెట్టుకున్నారు. ఆ గ్రామంలో 227 ఓట్లకు గాను 221 ఓట్లు ఉగ్రకు వేశారు. గత ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే రోడ్డు అభివృద్ధికి హామీ ఇచ్చారు. అయితే ఉపాధి హామీ నిధులను ఎక్కువ భాగం పామూరు పట్టణానికి కేటాయించారు. రెండో విడత నిధుల్లో కరోళ్ళపాడు రోడ్డుకు నిధులు కేటాయిస్తారని ఆ గ్రామ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. మంచి ప్రభుత్వం - మంచి ఎమ్మెల్యే మాకు అండగా ఉన్నారని, ఉగ్ర హయాంలో శిథిలావస్థలో ఉన్న రోడ్డు బాగుపడుతుందన్న ఆశాభావాన్ని గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారు.







## బాధితులకు అండగా ఉంటా

కార్యకర్తల పాడే మోసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, అక్టోబర్ 27)
యర్రగొండపాలెం పట్టణంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నూర్ అహ్మద్ (25) మొగల్ అఫ్రోజ్ బెగ్ ఇద్దరు యువకుల భౌతికకాయాన్ని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి (తరువాయి 4లో...)



## అపూర్వ విద్యార్థుల కలయిక అమోఘం

ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే కందుల,
జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, అక్టోబర్ 27)
మానవ జీవితంలో అపూర్వ విద్యార్థుల కలయిక అమోఘం, అద్భుతం అని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75 విద్యా వసంతాల వజ్రోత్సవ వేడుకల కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముత్తోజు సుధాకర్, పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ, సహకారాలతో ఆదివారం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఒంగోలు పార్లమెంట్ సభ్యులు




మాగుంట శ్రీనివాసులు రెడ్డి,మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంయుక్తంగా మాట్లాడుతూ అపూర్వ విద్యార్థుల వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడానికి ఉపాధ్యాయ బృందానికి ఎంతో ఓర్పు నేర్పు ఉండాలన్నారు. పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయ, సహకారాలతో పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తయారుచేసిన ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ పలు అభివృద్ధి కార్యక్రమాలు మా ఇద్దరి కలయికతో అభివృద్ధి పథంలో నడిపేందుకు తమ (తరువాయి 4లో...)

# అపూర్వ విద్యార్థుల కలయిక అమోఘం







వంతుకృషి చేస్తామని హామీ ఇచ్చారు. తర్లుపాడు కు జూనియర్ కాలేజీకి పర్మిషన్. మార్కాపురం నుండి తాడి వారి పల్లి ఎక్స్ రోడ్డు వరకు సుమారు 50 కోట్లతో డబుల్ రోడ్డు ను ఏర్పాటు చేసి చరిత్రలో నిలిచిపోయే పనులకు శ్రీకారం చుడతామన్నారు.తర్లుబాడు రైల్వే స్టేషన్ లో ప్రతి రైలు ఆగేదానికి ప్రయత్నిస్తామన్నారు. అలాగే. ఓవర్ బ్రిడ్జ్ ల విషయంపై కూడా ప్రస్తావించారు మీ అందరి ఆశీర్వాదాలు మాపై ఉన్నంతకాలం మంచి పనులు చేయడానికి ముందంజలో ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న ప్రాస మణి చమత్కారమైన పదాలతో కార్యక్రమాన్ని కనుల విందుగా కొనసా గించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే లను, పాఠశాల స్థల దాతలను, పాఠశాల విద్యార్థిని విద్యా ర్థులకు మౌలిక వసతులు కల్పించిన దాతల అందరిని ఘనంగా పాఠశాల బృందం సన్మానిం చింది. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:00 వరకు విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో కూటమి అభ్యర్థులు మార్కాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ గారు బిజెపి నాయకుడు పివి కృష్ణారావు, అన్ని పార్టీల నాయకులు కార్యకర్తల తోపాటు సుమారు 5000 మంది అపూర్వ విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొని వజ్రోత్సవ వేడుకలను దిగ్విజయం చేశారు.అనంతరం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీనివాసరెడ్డి , మార్కాపురం ఎమ్మెల్యే నారాయణ రెడ్డి మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలో హజరత్ ఖాసీం బాబా, దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ, తర్లుపాడు మండల కన్వీనర్, మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ మౌలాలి, సీనియర్ నాయకులు హరి బాబు, తాళ్లపల్లి సత్యనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా ఉంటా



చంద్రశేఖం సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జరిగిన అంత్యక్రియాల్లో పాల్గొని మసీదులో జరిగిన జనాజా నమాజును చదివి ముస్లీంలతో కలిసి ఆ యువకుల భౌతిక కాయలను భుజం భుజం కలిపి పాడేను ఖబరస్దాన్ వరకు మోసారు. చనిపోయిన యువకుల దగ్గర పార్టీలను చూడకుండ,ఈ నియోజక వర్గ శాసనసభ్యులుగా పరమర్శించడం తన బాధ్యతగా భావించి ప్రమాదం జరిగిన రాత్రి నుంచి ఆసుపత్రి వద్దకు రావడం, అనంతరం భౌతికయాలను సందర్శించడం అంత్యక్రియాల్లో పాల్గొని మానవత్వం చాటడంపై పట్టణంలో చర్చకు దారితీసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థనలు చేశారు.

## రక్తదాన శిబిరంలో రక్త దానం చేసిన కంభం విలేకరులు

### మీడియా ప్రతినిధులను అభినందించిన డీఎస్పీ నాగరాజు

(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 27)

పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా




ఆదివారం కంభం పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో తమ వంతు సమాజ బాధ్యతలో భాగంగా కంభం సాక్షి, ఎన్టివి, సూర్య విలేకరులు షేక్ ఖాదర్ బాషా, షేక్ సుభాని, షేక్ సుభాని రక్త దానం చేశారు. రక్త దానం చేసిన జర్నలిస్టులను మార్కాపురం డీఎస్పీ నాగరాజు, కంభం సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లిఖార్జునరావు, కంభం, బేస్తవారిపేట, అర్ధవీడు ఎస్ఐలు నరసింహారావు, ఏ రవీంద్రారెడ్డి, సుదర్శన్‌లు ప్రత్యేకంగా అభినందించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంభం ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ డాక్టర్ శివ నాయక్, పోలీసు సిబ్బంది, ఆసుపత్రి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో వివాహా మహొత్సవం

### హాజరైన కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 27)

ఉలవపాడు మండలం పరిధిలోని భీమవరం గ్రామంలోని ఆదివారం పులిచెర్ల వెంకటరెడ్డి కుమారుడు మధు, శిరీషల వివాహానికి మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## 'హై టెన్షన్'ను తగ్గించారు

ఇబ్బందులను షణ్ముఖ వెలుగు దినపత్రికలో "హైటెన్షన్ గుంతలు" అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. ఈ కథానికి ఆదివారం స్థానిక నాయకులు స్పందించారు. ఆ గుంతలకు మట్టి తోలించి గుంతలను పూడ్చడం జరిగింది. స్థానిక నాయకులకు, కార్పొరేటర్, షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యంకు వాహనదారులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.




# కంభం పోలీస్ స్టేషన్‌లో రక్తదాన శిబిరం

(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 27)

కంభం పట్టణంలోని పోలీస్ స్టేషన్‌లో ఆదివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా రక్తదాన శిబిరం మార్కాపురం డిఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులతో పాటు స్థానిక ప్రజలు విలేకరులు భారీఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగరాజు, కంభం సీఐ మల్లికార్జున,ఎస్సై నాగేశ్వరావు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న ఒక ప్రాణం కాపాడినవారు అవుతారని, అలాగే ప్రతి అరునెలలకు ఒకసారి రక్తం ఇవ్వడం మంచిదని రక్తం ఇచ్చిన వారం రోజులలో మళ్ళీ మన శరీరంలో రక్తం యధావిధిగా వస్తుందని అలాగే ఈరోజు ఇక్కడికి వచ్చి రక్తం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.







# 20 సూత్రాల అభివృద్ధి కమిటీ చైర్మన్ లంకా దినకర్‌కు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 27)
ఏపీ 20 సూత్రాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి మొదటిసారి ఒంగోలు విచ్చేసిన 20 సూత్రాల అభివృద్ధి కమిటీ చైర్మన్ లంకా దినకర్ ఆదివారం ఏ వన్ ఫంక్షన్ హాల్ నందు వారి మిత్రమండలి ఏర్పాటు చేసిన అభినందన సభలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు తదితరులు పాల్గొని లంక దినకర్‌కు అభినందనలు తెలిపారు.

# కృష్ణపట్నం పోర్టుకు ఎమ్మెల్యే సోమిరెడ్డి రాక



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 27)
అదాని కృష్ణపట్నం పోర్టుకు సోమవారం ఉదయం 10 గంటలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విచ్చేస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఆదివారం తెలిపింది. అఖిలపక్ష పార్టీ నాయకులతో కలిసి వస్తున్న ఎమ్మెల్యే కంటైనర్ టెర్మినల్ విషయం పట్ల సమీక్ష చేస్తారని కార్యాలయం పేర్కొంది. ఈ నేపథ్యంలో కృష్ణపట్నం పోర్ట్ సీఈఓతో భేటి అవుతారని తెలిపారు.

# ఒంగోలు ఎంపీ మాగుంట పర్యటన వివరాలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 27)



ఒంగోలు పార్లమెంటు సభ్యులు,మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈ నెల 29,30వ తేదీలలో జరిగే పర్యటన కార్యక్రమ వివరాలు వివరించారు. ఈ నెల 29వ తేదీ ఉదయం 9గంటలకు యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ పరిశీలన కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడుతో కలిసి పాల్గొన్నారు. 30వ తేదీ ఉదయం 8గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఉదయం 10గంటలకు ఒంగోలులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎన్డీఏ కూటమి నాయకులతో నిర్వహించే సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

# కాపు సోదరుల సమావేశం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 27)
కార్తీక వనభోజనాలు బలిజ భవన్,నెల్లూరులో నవంబర్ 10 ఏర్పాటు విషయమై కాపు సోదరుల తో కలిసి చర్చించడం జరిగింది. ఆ రోజున అందరూ గాయత్రి హెూమం చేసేందుకు, పిల్లలకు, మగవారికి, ఆడవారికి జంటలకు విడివిడిగా గేమ్స్, బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథులుగా మంత్రి పొంగూరు నారాయణ, వంగవీటి రాధాకృష్ణ, ఇతర అతిథులతో అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కాపు సోదరులందరూ విచ్చేసి సంఘీభావం తెలపాలని తీర్మానించారు.

# ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి పై వచ్చిన అవాస్తవ కథనాల పై ఆగ్రహం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు

## 50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ కుటుంబంపై అవినీతి ఆరోపణల సిగ్గుచేటు
## నిరాధార ఆరోపణలతో నిబద్ధత కోల్పోతున్నారు
## అవాస్తవ కథనాల వెనక ఎవరి హస్తముంది
## గతంలో వైసిపికి అనుకూలంగా పనిచేసిన వారి పనా...?



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 27)
50 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ కుటుంబ చరిత్ర కలిగిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డిపై నిరాధార అవాస్తవ కథనాలు ప్రచురించటం బాధాకరమని, దీనిని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాచర్ల నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు పట్టణ పార్టీ అధ్యక్షుడు కొమర దుర్గారావు , ఎనుముల కేశవరెడ్డి, మదర్ సాహెబ్ ,సూరె ఎలమంద ,మాచర్ల వాసు, మద్దికపు వెంకటరామిరెడ్డి ,పేరువాళ్ళ పుల్లారావు, నాసరయ్య లు తెలిపారు. ఆదివారం నెహ్రూనగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గడచిన ఐదేళ్లుగా మాచర్ల నియోజకవర్గ ప్రజలు దుర్భర జీవితం గడిపారని అన్నారు. బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేస్తానని ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని, అందుకు అనుగుణంగానే నియోజకవర్గ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కుటుంబం కార్యకర్తల కోసం ఆస్తులు పోగొట్టుకున్నారే తప్ప ఆస్తులు కూడగట్టలేదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. గత పాలకులు లిక్కర్ అధిక మొత్తంలో సిండికేట్ అయ్యి అమ్ముతున్న చోద్యం చూసిన వారు నేడు అవినీతి జరిగింది అంటూ నిరాధార ఆరోపణలు చేయటం సరికాదన్నారు. గత పాలకులు పాత్రికేయులను సైతం వెంటాడి వేటాడితే చెలించని వారు స్వేచ్ఛాయుత వాతావరణంలో శాంతియుత వాతావరణంలో ప్రజలు జీవిస్తూ ఉంటే లేనిపోని ఆరోపణలు చేస్తూ కథనాలు ప్రచురించి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పై బురద చల్లడం శోచనీయమన్నారు. గత వైసిపి నాయకులు ఇసుక దగ్గర నుండి లిక్కర్, రేషన్, గుట్కా వ్యాపారుల వద్ద నుండి వసూళ్లు చేసిన కథనాలు ప్రచురించని వారు అవాస్తవ కథనాలు ప్రచురించి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డిని అభాసుపాలు చేయాలని చూడటం సరికాదన్నారు. దీని వెనుక కుట్ర కోణం ఉందని తాము భావిస్తున్నామని అందుకనే దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి కి చెడ్డ పేరు వచ్చే విధంగా కథనాలు ప్రచురించే విధంగా ప్రోత్సహించిన తప్పుడు సమాచారం ఇచ్చిన వారి వివరాలు తెలియాల్సిందేనని అన్నారు. ఇది పార్టీలో ఉంటున్న వారి పనే లేదా వైసిపి వారిపనా అనే విషయం విచారణ ద్వారా బహిర్గతం కావాల్సిందేనని వారు అన్నారు. పరిపాలన అనుమతులు లేని కాలువల మరమ్మత్తుల పనులలో అవినీతి జరిగిందంటూ కథనాలు రాయడం సిగ్గుచేటన్నారు. గత పాలకుల హయాంలో మేజర్ కాలువలు మరమ్మత్తులు చేయక చిట్ట అడవులను తలపిస్తున్నాయని చివరి ఎకరా వరకు సాగునీరు అందించాలనే సంకల్పంతో రైతుల సహకారంతో ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఆర్థిక సహాయంతో పనులు జరుగుతున్న విషయాన్ని మీడియా మిత్రులు పనులు జరుగుతున్న మేజర్ కాలువల పైకి వెళ్లి గమనించి అభివృద్ధిని ప్రజలలోకి తీసుకువెళ్లాలని కోరారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాచర్ల నియోజకవర్గంలో పులి వచ్చింది మేకలు పారిపోయాయి అని చెప్పారంటే బ్రహ్మారెడ్డి నిబద్ధత పార్టీ అధిష్టానం లో ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవాలన్నారు. నిరంతరం కార్యకర్తల సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలతో కలిసి అహర్నిశలు అలుపెరగని పోరాటం చేస్తుంటే ఇలాంటి చౌకబారు ఆరోపణలతో కథనాలు వడ్డీ మార్చటం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.

పనిచేసే నాయకులపై ఇటువంటి అవమానకర కథనాలు ప్రభావం చూపిస్తాయని తాను చేయకపోయినా చేశానంటూ అవినీతి ఆరోపణలు చేయడం ద్వారా అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు దయచేసి మీడియా మిత్రులు అవినీతి ఆరోపణలు ప్రచురించే ముందు ఒక మారు సంబంధిత అంశాలను సునిసితంగా పరిశీలించి సంబంధిత వ్యక్తులు వివరాలు తీసుకుని కథనాలు ప్రచురించాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు జానీ బాబు, కాశీ విశ్వనాథం, ఓర్సు క్రాంతి కుమార్, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిసిఆర్ రాష్ట్ర కార్యదర్శిగా గుత్తి త్యాగరాజు




(షణ్ముఖ వెలుగు, వరదయపాలెం, అక్టోబర్ 27)
తిరుపతి జిల్లాలో సీనియర్ ఆక్టివ్ సభ్యులకు రాష్ట్ర,జోనల్ స్థాయిలో నియామకాలను సీసీఆర్ ఫౌండర్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ మంచికట్ల తిరుపతిలో అందజేశారు. అందులో వరదయ్యపాలెంకు చెందిన గుత్తి త్యాగరాజు ను రాష్ట్ర కార్యదర్శి(డ్రాఫ్టింగ్,జనరల్)గా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు.గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స(సీసీఆర్)సంస్థ పౌర,మానవ హక్కులపై ఉభయ తెలుగు రాష్ట్రల్లో అవగాహన కార్యక్రమం చేపడుతుందన్నారు. అందులో భాగంగా ఆర్టీఐ యాక్ట్ 2005 అవగాహన కార్యక్రమాలు ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల పరిశీలన,పరిశీలించిన అంశాలు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం ముఖ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.అనేక చోట్ల అవినీతి కి అడ్డుగోడలా సీసీఆర్ తయారవుతుందని అభిప్రాయపడ్డారు. గత కొన్ని సంవత్సరాలనుండి సీసీఆర్ లో విశిష్ట సేవలు అందిస్తున్న పలువురుకి తిరుపతిలో,సీసీఆర్ ఫౌండర్ ప్రెసిడెంట్ మంచికట్ల అనిల్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారన్నారు.రాష్ట్ర కార్యదర్శి(డ్రాఫ్టింగ్ ,జనరల్) గుత్తి త్యాగరాజు తో పాటుగా,రాష్ట్ర కో-ఆర్డినేటర్ గా మార్గబంధు లోకేష్, స్టేట్ కమిటీ అడ్వైజర్ గా మాజీ సైనికోద్యోగి మార్కండేయ రెడ్డి, ప్రెస్ , మీడియా జోనల్ కో-ఆర్డినేటర్‌గా వేణు గుండ్లురి, లీగల్ సెల్ అడ్వైసర్ గా న్యాయవాది దినేష్ లు నియామక పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు. తమ స్వంత పనులు చేసుకుంటూ,ప్రజా ప్రయోజనార్ధం తమదైన శైలిలో సేవలు అందిస్తున్నందుకు ఫౌండర్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ మంచికట్ల అభినందనలు తెలిపారు. సీసీఆర్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గుత్తి త్యాగరాజును పలువురు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్ధసారథి

(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 27)
సిఎస్ పురం గ్రామానికి చెందిన షేక్ రహమత్ జాని కుమార్తె షేక్ ఆఫ్రీన్, షేక్ సి హెచ్ నాగుర్ మీరా (లేట్) కుమారుడు కరిముల్లా వివాహ వేడుక ఆదివారం సిఎస్‌పురంలోని ఆర్ .యం.యస్ కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ వేడుకలో కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సత్యం, కొవిలంపాడు ఉప సర్పంచ్ తికనం బాబురావు,ప్రసాద్,కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాలల డిన్స్ డాక్టర్ పి రఘుపతి, డాక్టర్ పి వీరన్న గౌడ్, షేక్ ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



# ఇది రైతు ప్రభుత్వం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 27)
తెలుగుదేశం ప్రభుత్వం రైతు ప్రభుత్వమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని మిట్టమీదపల్లి, తిప్పాయపాలెం గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సబ్సిడీ పై శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ పంట పొలాలను ఈ క్రాఫ్ట్ నమోదు చేయించుకోవాలని, మొన్న కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంట నష్ట అంచనాలు తయారు చేయటం జరుగుతుందని తెలిపారు. రెండు రోజుల్లో రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యే వెలుగొండ ప్రాజెక్టును సందర్శించనున్నామని, వచ్చే బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.





# ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 27)**

పొదిలి పట్టణంలోని వివేకానంద డిగ్రీ కాలేజ్ నందు కొనకనమిట్ల మండల శాఖ యుటిఎఫ్ అధ్యక్షుడు కె.నాసర్ మహమ్మద్ అధ్యక్షతన యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఓవీ వీరారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వీరారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా మండల మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఉపాధ్యాయ సంక్షేమం కోసం యుటిఎఫ్ అనేక పోరాటాలు చేయడం వలన అప్రెంటిస్షిప్ రద్దు, కౌన్సిలింగ్ విధానం, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం, రీ గ్రూపింగ్ స్కేల్, మొదలు అంశాలను సాధించినట్టు తెలియజేసినారు, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 115 ను రద్దుచేసి ప్రభుత్వ విద్యారంగ వ్యవస్థను కాపాడాలన్నారు. సంబరాలు సందర్భంగా ఉపాధ్యాయులకు ఆటల పోటీలలో విజేత అయిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులకు కూడా ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారి బి.నర్సింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పిలిపించినప్పుడు మహిళా కార్యకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసినప్పుడే ఉద్యోగుల ఉపాధ్యాయులకు మనుగడ సాధ్యమవుతుందని అన్నారు . జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై మాట్లాడుతూ సిపిఎస్ రద్దు కోసం అనేక పోరాటాలు చేయడం వలన నేడు సిపిఎస్ ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటి మొదలగు అంశాలు లభించాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి.బాల వెంకటేశ్వర్లు, మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్.కామేశ్వరరావు, యుద్ధం శ్రీనివాసులు, టి నరసింహారావు, వై ఎస్ ఎన్ జ్యోతి, వై .హరిబాబు, పి శ్రీనివాస్ రెడ్డి కే తిరుపతిరెడ్డి, పి.విజయలక్ష్మి, టి.పద్మ, గాయత్రి, అపరంజి కుమారి, ఎస్కే కాసింసా, బి కృపారావు, ఆంజనేయ చౌదరి, కె నరసింహారావు, ఆర్ చంద్రమౌళి ,తదితరులు పాల్గొన్నారు.





అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఏ బాదుల్లా, మధర్వలి, తోట తిరుపతయ్య, ఆశ వెంకటేశ్వర్లు, కే విజయలక్ష్మి, చిన్నమ్మాయి మొదలగు రిటైర్డ్ అయిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎందుకురా అధికారి పి.బాల వెంకటేశ్వర్లు ఎన్నికల పరిశీలకు షేక్ అబ్దుల్ హై వ్యవహరించారు.

**కొనకనమిట్ల మండల నూతన కమిటీ :** మండల గౌరవ అధ్యక్షులు యుద్ధం శ్రీనివాసులు, మండల అధ్యక్షులు కే నాసార్ మహమ్మద్, మండల సహాధ్యక్షుడు టి నరసింహారావు, సహాధ్యక్షురాలు వైఎస్ఎన్ జ్యోతి, ప్రధాన కార్యదర్శి ఎస్ కామేశ్వరరావు, కోశాధికారి వై హరిబాబును, మహిళా కార్యదర్శి పి విజయలక్ష్మి, మహిళా కమిటీ కన్వీనర్ టి పద్మ, గాయత్రి, కో కన్వీనర్ జి అపరంజికుమారి, కుటుంబ సంక్షేమ పథకం కన్వీనర్ టిసిహెచ్ బాబురావు, కో కన్వీనర్ ఎస్కె కాసింసా, జిల్లా కౌన్సిలర్గా జి భారతీదేవి, పి శైలజ, బి కృపారావు, పి శ్రీనివాస్రెడ్డి, పి ఆంజనేయ చౌదరి, కే తిరుపతిరెడ్డి, కే నరసింహారావు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## విద్యుత్ టవర్ నిర్మాణం పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 27)**


మున్సిపాలిటీ పరిధిలో జరిగే విద్యుత్ టవర్ల నిర్మాణ పనులను ఆదివారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాల స్థానంలో టవర్ల నిర్మాణం విద్యుత్ అభివృద్ధి పథకాలలో ఒక గొప్ప పథకమని ఈ పథకం వలన విద్యుత్ రంగంలో చాలా మార్పులు వస్తాయన్నారు. టవర్ల నిర్మాణం వలన ఎంతటి భారీ వర్షాలకు, గాలి వానలకు విద్యుత్కు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ యధావిధిగా ఉంటుందన్నారు. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా విద్యుత్ స్తంభాల వలన అంతరాయం లేకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ పవన్ కుమార్, ఎల్ ఐ వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో సుదర్శన హోమం

### శ్రీగిరి ఆలయ నిర్మాత దివంగత ఆలూరు వెంకట రమణారావుకు ఘనంగా నివాళులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 27)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం ప్రముఖ వేద ఆగమ పండితులు పరాంకుశం సీతారామాచార్యులు బృందం ఆధ్వర్యంలో లోక కల్యాణాన్ని విశ్వ శ్రేయస్సును ఆకాంక్షిస్తూ సుదర్శన హోమాన్ని భక్తి శ్రద్ధలతో వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి సువర్ణ అష్ట దళ పద్మ పాదార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాత..వ్యవస్థాపక ధర్మకర్త దివంగత ఆలూరు వెంకట రమణారావు 71వ జయంతి సందర్భంగా శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణా రావు, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్, ఆలూరు జై శంకర్, ఆలయ ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, శ్రీగిరి దేవస్థానం సిబ్బంది, అర్చకులు వేద పండితులు, పలు రంగాల ప్రముఖులు రమణారావు చిత్ర పటానికి పూల మాలలు ఘనంగా నివాళు లర్పించారు. విద్యా వైద్య ఆధ్యాత్మిక సామాజిక సేవా రంగాలకు ఆలూరు వెంకట రమణా రావు చేసిన సేవలను పలువురు శ్లాఘించారు. ఆనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాన్ని అందజేశారు.

## చర్చి కట్టిస్తానని నట్టేట ముంచాడు

### పిన్నెల్లి అనుచరుడి నిర్వాకంపై భక్తుల ఆగ్రహం

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 27)**

విజయపురి సౌత్ ఎన్నికల్లో భక్తులంతా గంపగుత్తుగా వైసిపి ఓటు వేయాలని మీకు నూతన చర్చి నిర్మిస్తానని చెప్పి ఉన్న చర్చిని కూల్చి వైసిపి నేత పరారైన సంఘటన మాచర్ల మండలం విజయపురిసౌత్లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే విజయపురిసౌత్లోని గ్రంథాలయం సమీపంలో ఉన్న శాలోమ్ చర్చిలో గత 20 ఏళ్లుగా భక్తులు ప్రార్థనలు నిర్వహిస్తున్నారు.ఈ ఏడాది జనవరిలో పిన్నెల్లి అనుచరుడు బూడిద శ్రీను చర్చి పెద్దలను కలిసి మీరంతా పిన్నెల్లికి ఓటువేస్తే గెలుపోటములతో సంబంధం లేకుండా మీ చర్చిని పునర్ నిర్మిస్తానని చెప్పాడు.అనంతరం చర్చి కూల్చివేశాడు.నెలలు గడుస్తున్నా చర్చి పనులు ప్రారంభం కాలేదు.చర్చి ని నిర్మించాలని పలుమార్లు ఆ నేతను భక్తులు కోరగా ఎన్నికలు అడ్డుగా ఉన్నాయంటూ సమాధానం దాటవేశాడు.ఇప్పటికీ పనులు ప్రారంభిచక పోవడంతో మోసపోయామని భక్తులకు అర్ధమయింది. ఇటీవల మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డిని కలిసి జరిగిన సంఘటనను చర్చి పెద్దలు వివరించారు. తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు.



## కొండచిలువను పట్టుకున్న స్నేక్ రిస్క్ టీం మల్లికార్జున్





**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 27)**

మండలంలోని మిట్టపాలెం గ్రామంలోని రైతు ఓట్ల చిన్న వెంకటేశ్వర్లు కంది చేను దగ్గర మేత కెళ్ళిన మేక పిల్లను పొలంలో ఉన్న కొండచిలువ మేక పిల్ల మెడకు చుట్టుకుని ఉంది. మేకల కాపరి తేలుకుట్ల పెదనాగయ్య చూసి గ్రామ రైతులకు తెలియపరచగా ఆ రైతులు రిస్క్ టీం మల్లికార్జునకు ఆదివారం ఫోన్ చేసి తెలియపరచగా స్నేక్ రిస్క్యూటి మల్లికార్జున్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కొండచిలువను బంధించి తీసుకెళ్ళాడు. స్నేక్ రిస్క్ టీం మల్లికార్జున్ను గ్రామంలోని రైతులు గొర్ల కాపర్లు అభినందించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ.

### అమ్మవారికి పూజలు నిర్వహించిన సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా కుటుంబ సభ్యులు



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 27)**

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమత్ బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, వారి కుటుంబ సభ్యులు. వారికి పూజారులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

## గాండ్ల తెలికల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 27)**

పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోంలో పొదిలి యూనిట్ గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిటెంశెట్టి వెంకట కృష్ణారావు అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు అక్టోబర్ పదవ తేదీ ఆదివారం నాడు జిల్లాస్థాయి కార్తీక వనభోజనం మహోత్సవం పొదిలి పట్టణంలో జరుపుటకు ఏకగ్రీవంగా తీర్మానించ డమైనది. అదేవిధంగా గాండ్ల సంక్షేమ సంఘం క్యాలెండరు నందు అందరూ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి మాట్లాడుతూ నవంబర్ 10వ తేదీన జరిగే కార్తీక వనభోజనం మహోత్సవంలో గాండ్ల సామాజిక వర్గ ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, బట్టు రామారావు, బట్టు పిచ్చయ్య, వరికుంట్ల వెంకటేశ్వర్లు (టిడిపి), ఏరువ వెంకటరామయ్య, చిట్టెంశెట్టి ప్రభాకర్, శ్రీనివాసులు, శేషగిరి, శివయ్య, వరికుంట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫస్ట్ ఎయిడ్ అతిక్రమించి వైద్యం చేస్తే క్రిమినల్ చర్యలు

ఉలవపాడు ఆర్ఎంపీలను హెచ్చరించిన కరేడు వైద్యాధికారి డాక్టర్ కె శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 27)

జిల్లా అధికారుల ఆదేశానుసారం ఆదివారం ఉలవపాడులోని ఆర్ఎంపీలను ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేయాలని, సెలైన్లు పెట్టడం, ఇంజక్షన్లు వేయడం గాని చేయరాదని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆగకుండా జాగ్రత్త వహించాలని, ఇక నుంచి వచ్చే సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించాలని రోగులకు ఇచ్చే మాత్రలు, స్టెరాయిడ్స్ ఉండకూడదని, ఇక నుండి ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని ఫస్ట్ ఎయిడ్ అతిక్రమించి ఎవరైనా వైద్యం చేస్తే వారిపై క్రిమినల్ చర్యలకు వెనుకాడబోమని ప్రజల ప్రాణాలతో చెలగాడం ఆడకూడదని హెచ్చరించారు. తనిఖీలు చేసిన విషయం జిల్లా ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా తెలియజేస్తామని కరేడు వైద్యాధికారి డాక్టర్ కె శ్రీనివాసరావు తెలిపారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో మొదటి వార్షికోత్సవం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 27)

భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు మై భారత్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఎన్ఎస్ఎస్, కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజ్ సంయుక్త ఆధ్వర్యంలో దివాలి విత్ మై భరత్ కార్యక్రమాలను ఈ నెల28వ తేదీ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా 28వ తేదీ ట్రాఫిక్ నియంత్రణ మీద వీఆర్ సి సెంటర్ నందు అవగాహన కల్పించారు. 29వ తేదీ కూరగాయల మార్కెట్ శుభ్రం చేయుట 30వ తేదీ సర్వజన ఆసుపత్రి శుభ్రపరచుట జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కృష్ణ చైతన్య డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన యువత ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం యువతలో సేవాభావాన్ని పెంచడం దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడమేనని జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రత్యేక అలంకరణలో అల్లూరి పోలేరమ్మ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 27)

మార్కాపురం శివారులో వెలసిన శ్రీ అల్లూరు పోలేరమ్మ తల్లి భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్నారు. ఆదివారం కావడంతో ఆలయ అర్చకులు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో విశేషంగా ముస్తాబు చేశారు. శ్రీమహాకాళి, మహాలక్ష్మి, మహా సరస్వతి, గ్రామరక్షకి అలంకరణలో భక్తులకు అల్లూరి పోలేరమ్మ తల్లి దర్శనమిస్తున్నారు. చుట్టూ పక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకునేందుకు తరలివస్తున్నారు.

# నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు కౌంటర్‌ను నెల్లూరులో ఏర్పాటు చేయడం శుభసూచికం

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 27)

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు సెంటర్‌ను పుట్టింటైనటువంటి నెల్లూరులో ఏర్పాటు చేయడం శుభసూచకమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం నెల్లూరు మాగుంట లేఔట్ లో ఆయన నూతన చాపల పులుసు దుకాణమును ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ శాసనసభ్యులు కాటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు అంటేనే గుర్తుకు వచ్చేది నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు అని ఆయన అన్నారు. బయట రాష్ట్రాల నుంచి వచ్చిన, ఇతర ప్రముఖులు ఎవరైనా నెల్లూరుకు వచ్చిన తొలిసారిగా అడిగేది నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసేనని ఆయన అన్నారు. ఈ చేపల పులుసుకి కోట్లాదిమంది కస్టమర్లు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా షాపు యజమాని ఆర్వి మాట్లాడుతూ తాము గత ఎన్నో సంవత్సరాల నుంచి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసును ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ చేపల పులుసు దుకాణంకు ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది కస్టమర్లు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. తాము గతంలో చెన్నైలోనూ, బెంగళూరులోనూ ఈ దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ తొలిసారిగా తన జన్మస్థలమైన నెల్లూరులో ఆదివారం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన స్నేహితుల సూచనల మేరకు, కస్టమర్ల సూచనల మేరకు, పట్టణంలోని మాగుంట లేఔట్ లో సొంత దుకాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెల్లూరు కు వచ్చిన ప్రతి వీఐపీకి మొదట గుర్తుకొచ్చేది శ్రీ పొట్టి శ్రీరాములు అని, తరువాత నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు అని ఆయన తెలిపారు. తమ దగ్గర సరసమైన ధరలతో ఈ చాపల పులుసును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తమ దుకాణంలో వివిధ రకాల చేపలతో స్వచ్ఛమైన ధరలతో ఈ పులుసును ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. కస్టమర్లకు అనుకూలంగా వివిధ రకాల చేపలతో తమ దుకాణంలో 24 గంటలు ఈ చేపల పులుసు అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు. తన పూర్వీకుల ఏర్పాటుచేసిన ఈ చేపల పులుసు దుకాణాన్ని ఆదివారం తాము కొత్తగా ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. తాను గతంలో ఈ దుకాణం నిర్వాహక్కునే కాక తన సొంత తెలివితేటలతో జబర్దస్త్ లోనూ, రాజకీయాల్లోనూ కొనసాగుతున్నానని ఆయన తెలిపారు. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తనకు సోదరులాంటి వాళ్ళని వాళ్ళ ఆశీస్సులు నాకు ఎల్లవేళలా ఉండాలని ఆయన అన్నారు. ఇప్పుడు ఇటీవల మారిన రాజకీయ పరిణామాల్లో నెల్లూరు పెద్దారెడ్డి చాపల పులుసు అంటే ఎంత ప్రాముఖ్యత, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరుకు పెద్దాయన లాంటివాడని ఆయన అన్నారు. గతంలో మాజీ శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి గురించి మాట్లాడుతూ అనేకసార్లు ఆయన చేసే కార్యక్రమాలు దందాల మీద పోరాటం చేయడం జరిగిందన్నారు. తాను ఎప్పుడు కూడా రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తోటు, ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తోటి మా ప్రయాణం చివరి స్థాయికి వరకు కొనసాగుతుందని ఆయన కరాకండిగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయన అనుచరులు, పట్టణ ప్రజలు అత్యంత సంఖ్యలో పాల్గొన్నారు.



# నేను మాట్లాడిన దానిలో తప్పు లేదు

## పొత్తు ధర్మం, మిత్ర ధర్మం పాటిస్తూనే ఉన్నాం

## టిడిపి నాయకుడు శశికాంత్ భూషణ్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 27)

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో తాను మాట్లాడిన దానిలో ఎలాంటి తప్పు లేదని టిడిపి నాయకుడు ఎద్దు శశికాంత్ భూషణ్ పేర్కొన్నారు. తాము పొత్తు ధర్మం, మిత్ర ధర్మం పాటిస్తూనే ఉన్నామని స్పష్టం చేశారు. ఒంగోలులోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శశికాంత్ భూషణ్ మాట్లాడుతూ బాలినేని శ్రీనివాసరెడ్డిని జనసేన పార్టీలో చేర్చుకునే విషయమై జనసేన పెద్దలు కొంచం ఆలోచించుకొని నిర్ణయం తీసుకొని ఉంటే బాగుండేదని అన్నాను తప్పితే, ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గురించి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేశారు. ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, బాలినేని కుటుంబానికి శాశ్వత శత్రుత్వం ఉంటుందని తెలిపారు. ఒంగోలులోని జీజీహెచ్ లో తమపై జరిగిన దాడి కేసును పునర్విచారణ చేయాలని కోరారు. జనసేనపై నేను ఏమైనా తప్పుగా వ్యాఖ్యలు చేసి ఉంటే బేషరతుగా ఉపసంహరించుకుంటానని స్పష్టం చేశారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు ముత్తన శ్రీనివాసరావు, 21వ డివిజన్ అధ్యక్షులు జీ బాబురావు, బీ వెంకట్, షేక్ అల్లభక్షు, బీ రవిబాబు పాల్గొన్నారు.




# నూతన డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 27)


కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీలలో డ్రైనేజీ కాలువలు లేని చోట్ల నూతన డ్రైనేజీ కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని శివనగర్ కాలనీలో ఇటీవల వర్షాలకు మట్టి డ్రైనేజీల్లో వ్యర్థాలు పేరుకుపోయి డ్రైనేజీ నీరు రోడ్లపైకి ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతూ ఉండడంతో స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ చైర్మన్ శుక్రవారం శివనగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందిచే డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించారు. ఆయన మాట్లాడుతూ శివనగర్ కాలనీలో , శివారు కాలనీలో బట్టి డ్రైనేజీ కాలువలు ఉన్న ప్రదేశాల్లో నూతనంగా సిమెంట్ డ్రైనేజీ కాలువల నిర్మాణానికి త్వరలో చర్యలు తీసుకుంటామని, ప్రజలకు డ్రైనేజీ సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, సచివాలయ శానిటేషన్ సెక్రటరీ రెహమతుల్లా , వార్డులోని ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజన మహిళపై లైంగిక వేధింపు

(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 27)

చేజర్ల మండలం యనమదల గ్రామానికి చెందిన ఓ గిరిజన మహిళపై అదే గ్రామానికి చెందిన మలినేని (పెంచలయ్య) పెంచల నాయుడు గత కొన్ని రోజులుగా అసభ్య ప్రవర్తనతో ఆమెని మానసికంగా హింసిస్తున్నారు.ఆమెకు పెళ్లి అయ్యి ఒకటిన్నర సంవత్సరం అయినా కానీ పిల్లలు పుట్టడం లేదని ఎందుకు పుట్టలేదని బాధ పెట్టాడు .నాతో ఉండాలని వేధించసాగాడు దీంతో మనస్థాపాన్ని గురైన ఆ మహిళ ఆదివారం గులికలు మింగింది. ప్రాథమిక వైద్యం కోసం చేజర్ల. (పీ.హెచ్ సీ) ప్రభుత్వ ఆసుపత్రిలో బంధువులు చేర్పించారు. వైద్యులు చికిత్స చేసి గులికిలను కక్కించారు. ఈ విషయాన్ని వైద్యాధికారి మెహతాబ్ తెలిపారు. ప్రస్తుతం ఆమె హాస్పిటల్లో ఉంది.

# 20 సూత్రాలకు పథకం చైర్మన్‌కు శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 27)

20 సూత్రాలకు పథకం చైర్మన్‌గా నియమితులై బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆదివారం ఒంగోలులో ఏ వన్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఆత్మీయ సమావేశం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం, కార్యదర్శి టి అనంతమ్మలు పాల్గొని లంకాదినకర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 20సూత్రాల కార్పొరేషన్ చైర్మన్ లంకా దినకర్‌కు జనసేన నేతలు శుభాకాంక్షలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 27)

ఒంగోలు లోని ఏ1 కన్వెన్షన్ హాల్ లో 20సూత్రాల కార్పొరేషన్ చైర్మన్‌గా లంకా దినకర్ నియమితులైన సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి హాజరై లంకా దినకర్‌కి ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్, జిల్లా జనసేన నాయకులు, రవిశంకర్ గ్రూప్ అధినేత కంది రవిశంకర్‌లు శుభాకాంక్షలు తెలిపారు.

# మృత్యువులోనూ వీడని స్నేహం

**ఊరు చివర పెట్రోల్ బంక్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ**
**అక్కడికక్కడే మృతి చెందిన ఇద్దరు స్నేహితులు**
**యర్రగొండపాలెం పట్టణంలో విషాదఛాయలు**





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, అక్టోబర్ 27)

ఎక్కడికైనా ఇద్దరు కలిసి వెళ్తుంటారు. కష్టసుఖాల్లో సహకరించుకుంటారు. చివరకు మృత్యువులోనూ స్నేహబంధాన్ని మరువలేదు. విధి ఆడిన వింత నాటకంలో ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

**కలసి మెలసి స్నేహం :** యర్రగొండపాలెం పట్టణానికి చెందిన నూర్ అహ్మద్ (25) మొఘల్ అఫ్రోజ్ బేగ్ (20) 10 సంవత్సరాల క్రితం ఏర్పడిన స్నేహం అప్పటినుంచి కొనసాగుతూ వచ్చింది. మంచి స్నేహితులుగా పట్టణంలో వీరికి మంచి పేరు ఉంది. ఎక్కడికైనా ఇద్దరు కలిసి వెళ్లేవారు. ఎంతో అన్యోన్యంగా కలిసి తిరిగే వీరిని రామలక్ష్మణులుగా గ్రామస్తులు పిలిచేవారు.

**కబళించిన లారీ :** యర్రగొండపాలెం పట్టణం జాతీయ రహదారి కావడంతో హరహదారిపై నిత్యం హైదరాబాదుకు వెళ్లే వాహనాలు తరచుగా వెళు తుంటాయి. లారీ డ్రైవర్లు రోడ్డు నిబంధనలు విస్మరించి అతివేగంగా వాహనాలను నడుపుతుండడంతో ఇప్పటికీ పలు ప్రమాదాలు చోటుచేసుకుని పలువురు క్షతగాత్రులయ్యారు. శనివారం రాత్రి యర్రగొండపాలెం పట్టణానికి చివర ఉన్న ఓ డాబాలో డిన్నర్ చేయటానికి వెళ్లి అక్కడ ఆర్డర్ ఇచ్చి సర్వర్ కి మళ్లీ వస్తామని చెప్పి సరదాగా మార్కాపురం వెళ్లే రహదారిలో పెట్రోల్ బంకు సమీపంలో ఎదురుగా వేగంగా వస్తున్న లారీ ఢీ కొన్ని నూర్ అహ్మద్, అఫ్రోజ్ బిగ్ అక్కడికక్కడే మృతి చెందారు.

**యర్రగొండపాలెం పట్టణంలో విషాదఛాయలు :** ప్రమాదం జరిగిన ప్రాంతం పట్టణానికి సమీప దూరంలో ఉండటంతో విషయం వెంటనే పట్టణ ప్రజలకు తెలిసిపోయింది. దీంతో పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు అక్కడకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఎంతో స్నేహంగా ఉన్నా ఇద్దరిని కబళించి ఎంత పని చేశావయ్యా దేవుడా..? అంటూ రోదించారు విషయం తెలుసుకున్న పట్టణ ఎస్సై, సీఐ, సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ ను, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సర్వజన ఆస్పత్రి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తూము వారి వివాహ కార్యక్రమం పాల్గొన్న ప్రముఖ రాజకీయ నాయకులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 27)

కనిగిరి మండలం బొమ్మిరెడ్డిపల్లి పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు కాంట్రాక్టర్ తూము వెంకటకృష్ణారెడ్డి వివాహ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్‌లు. పవిత్ర ఫంక్షన్ హాల్‌లో కృష్ణారెడ్డి వివాహానికి హాజరైన దద్దాల మంజు భార్గవి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు,తాతపూడి నాని గంజి రవీంద్ర వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ళ శ్రీను వధూవరులను ఆశీర్వదించిన ప్రజా హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లికార్జునరావు, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ కనిగిరి తాలూకా అధ్యక్షులు పిల్లి రమణారెడ్డి, సింగంపల్లి రాంప్రసాద్, దళిత హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు గోన దానయ్య, ప్రజా హక్కుల వేదిక నాయకులు బత్తుల సునీల్, గడ్డం తిరిపాలు, తదితరులు పాల్గొన్నారు.



## నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 27)

నీటి సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయడం జరిగిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. ఆదివారం కనిగిరి పట్టణంలోని 3వ వార్డు శంకవరంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ప్రజలు నీటి సమస్య ఏర్పడి చాలా ఇబ్బంది పడుతున్నారని గుర్తించి ఇంటింటికి పైపు లైన్స్ ద్వారా శాశ్వత నీటి పరిష్కారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, మీరావలి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





## ఓ ప్రముఖ దినపత్రికలో ప్రచురించిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన జమ్మలమడక జనసేన



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, అక్టోబర్ 27)

మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులపై నిరాధార ఆరోపణలు ఓ ప్రముఖ దినపత్రికలో ప్రచురించిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు జమ్మలమడక జనసేన నాయకులు నార్ల అంకారావు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాచర్ల నియోజకవర్గం మొత్తం కూడా ప్రశాంతమైన వాతావరణంలో ఉందన్నారు. గత ప్రభుత్వంలో నడిచిన గ్రానైట్ లారీలు ఈరోజు ఎక్కడా కూడా లేకుండా అవినీతిపరుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్న ఏకైక వ్యక్తి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, ఇటువంటి వ్యాఖ్యలు ఆయన పై రాయడం ఎంతవరకు సబబన్నారు. ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు వారి పనిని వారు చేసుకుంటూ స్వేచ్ఛగా జీవిస్తూ ఉన్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న వాస్తవ పరిస్థితులను పత్రిక సోదరులు ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

## రమణ బోయిన లక్ష్మీ నరసయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఉపసర్పంచ్ యాదాల



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 27)

స్థానిక పట్టణంలోని భగత్ సింగ్ వీధిలో నివాసముంటున్న రమణ బోయిన లక్ష్మీనరసయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల సాయికుమార్ ఈ సందర్భంగా ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఓగురు ఏడుకొండలు, గుత్తి రాజా, నరసింహారావు,కావిడి సుబ్బయ్య, మద్దెల హరీష్, తదితరులు ఉన్నారు.

## నవీన్ వివాహ వేడుకల్లో పాల్గొన్న వార్డ్ మెంబర్ ఇర్రి కృష్ణారెడ్డి



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 27)

బెంగళూరులోని ఫంక్షన్ హాల్‌లో నవీన్ వివాహం కు పామూరు పట్టణం రెండో వార్డ్ మెంబర్ ఇర్రి కృష్ణారెడ్డి హాజరయ్యారు. నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## 104 యూనియన్ సిఐటియు అనుబంధ సమావేశం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 27)

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 యూనియన్ సిఐటియు అనుబంధ సమావేశం సభ్యుల కోరిక మేరకు పొదిలి ఎన్జిఓ హెూంలో నిర్వహించారు. ఈ సమావేశం రాష్ట్రంలో ప్రభుత్వ మార్పిడి జరిగిన సందర్భముగా మనం 104 ఉద్యోగుల భవిష్యత్తు, ఉద్యోగ భద్రత,అరబిందో కంపెనీ యొక్క బకాయిలు, మన యొక్క సమస్యలు వాటి గురించి చర్చించి వాటిని రాష్ట్ర కమిటీకి పరిచి వారు చేయబోయే భవిష్యత్తు కార్యక్రమానికి మనం సంఘీభావం తెలియపరచి మన ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర కమిటీ చేయూ యొక్క కార్యక్రమం మనకు కూడా అమలు చేద్దామని నిర్ధారించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అధ్యక్షుడు ఏ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.రవివర్మ, కోశాధికారి పి శ్రీధర్‌రెడ్డి, కన్వీనర్ జి నరేంద్ర, పి సుబ్బయ్య, ఏ శ్రీకాంత్, కే ఉదయ భాస్కర్, జె వెంకటేశ్వర్లు, 104 డిఈఓలు, డ్రైవర్ పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన సానికొమ్ము, గాయం



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, అక్టోబర్ 27)

మండలంలోని తిమ్మారెడ్డిపల్లిం పాలెం లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, మండల కస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డిలు ప్రారంభించారు. అబ్జర్వర్ పాగాల పెద్ద కోటేశ్వరరావు, సర్పంచ్ దశరధ, కుందురు బ్రహ్మారెడ్డి, రవి, చీకటి వెంకట సుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 30న కొండపిలో జాబ్‌మేళా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 27)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన బుధవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొండపి యందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి జే రవితేజ యాదవ్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు డి మార్ట్, ఫ్లిప్ కార్డ్ , డైకిన్ సంస్థలు పాల్గొననున్నాయన్నారు. జిల్లాలోని 19 సం నుంచి 35 సంవత్సరం మధ్య గల 10వ, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ ,యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు ,ఆధార్ కారు, సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ.14,000 నుండి రూ.25,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరములకు స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎం గోపికృష్ణ 8897964505 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com